www.prajasakti.com

ప్రజాశక్తి

5

బుధవారం 9 ఆగస్టు 2023

చిత్తూరు



17న వాచీలు టెండర్ కమ్ వేలం

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలలో హుండీ ద్వారా భక్తులు కానుకగా సమర్పించిన వాచీలను 17న టెండర్ కమ్ వేలం వేయనున్నారు. ఇందులో హెచ్‌ఎంటి, సీకో, సిటిజన్, టైమ్స్, సోని, టైటాన్, క్యాషియో, టైమెక్స్, ఆల్విన్, సొనాట, టైమ్‌వెల్, ఫాస్ట్‌ట్రాక్ కంపెనీల వాచీలున్నాయి. కొత్తవి/ఉపయోగించిన/పాక్షికంగా దెబ్బతిన్న వాచీలు మొత్తం 14 లాట్లు వేలంలో ఉంచారు. ఇతర వివరాలకు తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ కార్యాలయాన్ని 0877-2264429 నంబరులో కార్యాలయ వేళల్లో సంప్రదించగలరు.

చంద్రబాబును ఏ వన్ ముద్దాయిగా చేర్చాలి

- పోలీసులు లేకుంటే చంద్రబాబుకు రక్షణ ఉండేదా..?
- కంటి చూపు కోల్పోయిన కానిస్టేబుల్‌కు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియో
- డిప్యూటీ సీఎం నారాయణస్వామి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఉగ్రవాదిలా పుంగనూరులో అల్లర్లను ప్రేరేపించిన ప్రతిపక్ష నేత చంద్రబాబును ఏ వన్ ముద్దాయిగా అరెస్టు చేయాలని, శాంతి భద్రతలు కాపాడంలో పోలీసులు సహనం హర్షించదగ్గ విషయమని డిప్యూటీ సిఎం నారాయణస్వామి అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పుంగనూరు ఘటనలో కంటిచూపు కోల్పోయిన రణధీర్‌కు స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించడంతో పాటు వారి కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ మాట్లాడుతూ ఇటీవల పుంగనూరులో జరిగిన దుర్ఘటనలో కొంతమంది పోలీస్ సిబ్బందికి చిన్నపాటి గాయాలు మరికొందరికి తీవ్రగాయాలు అయ్యాయని, అందులో రణధీర్ అనే కానిస్టేబుల్‌కు ఒక కన్ను బాగా దెబ్బతిన్నదని, వీరికి నిష్ణాతులైన సర్జన్‌ల ద్వారా వైద్యం అందించడం జరిగిందని, అవకాశాన్ని బట్టి దెబ్బతిన్న కంటికి బదులు మరొక కన్ను అమర్చడానికి పరిశీలిస్తున్నామని తెలిపారు. జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుంగనూరు కార్యక్రమం నేపథ్యంలో విధి నిర్వహణలో ఉన్న పోలీసులను విచక్షణా రహితంగా బీర్ బాటిల్స్, కర్రలు, రాళ్ళతో దాడి చేసిన దురదష్టకర సంఘటనలో 13 మంది పోలీసులు తీవ్రగాయాల పాలవ్వగా 50 మంది పోలీసులకు స్వల్ప గాయాలయ్యాయని తెలిపారు. ఇందులో రణధీర్ అనే కానిస్టేబుల్ అల్లరి మూకలను నిరోధించే క్రమంలో తన కంటిచూపును పోగొట్టుకోవడం చాలా భాదాకరమని తెలిపారు. ఇంత మంది పోలీసులు గాయాలపాలైన కూడా కొంత మంది పోలీసులే పరోక్షంగా కారణమంటూ విషప్రచారానికి తెరలేపారని దీనిపై పత్రికా ముఖాన నిజానిజాలు స్పష్టం చేస్తానని తెలిపారు. ఆ సమయంలో రణధీర్ లాంటి పోలీసు సిబ్బంది అక్కడ వెనుతిరిగింటే అల్లరి మూకలు ఎటువంటి విధ్వంసాలు చేసింటారో మన ఉహకే అందనిది అన్నారు. అతను తన కంటి చూపును కోల్పోయింది తన బార్య బిడ్డలా కోసమో తన కుటుంబం కోసమో వారి బందువుల కోసమో కాదని, తన విధి నిర్వహణలో ముందుకు దూసుకొస్తున్న అల్లరి మూకలను కట్టడిచేసి శాంతి భద్రతలు కాపాడాలనే ఉద్దేశంతో తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి రాళ్ళదాడిని ఎదుర్కొని లాఅండ్ ఆర్డర్‌ను కాపాడాడని తెలిపారు. పోలీసుల త్యాగాలను గుర్తించకపోయినా పర్వాలేదు అవహేళన చేయకుండా ఉంటే చాలని తెలిపారు. పోలీస్ డిపార్టుమెంటు నిష్పక్షపాతంగా ఎల్లప్పుడూ ప్రజల ధన, మాన, ప్రాణాలు కాపాడడానికి శాంతి భద్రతలు కాపాడడానికి నిరంతరం విధులు నిర్వర్తిస్తుంటారని తెలిపారు. పోలీసులు ఏ పార్టీకి అతీతం కాదుని, జరిగిన ఈ గొడవలో పోలీసులు అత్యంత సమన్వయం పాటించి వారి వద్ద ఆయుధాలు ఉన్న కూడా తొందరపాటు చర్యలకు లోను కాకుండా నియంత్రణతో గాయాలపాలైన కూడా తమ విధి నిర్వర్తిస్తూ ప్రజలకు, శాంతిభద్రతలకు ఎటువంటి భంగం కలగకుండా అల్లరి మూకలను కట్టడి చేయడంలో పోలీసు అధికారులు, సిబ్బంది అందరు లా అండ్ ఆర్డర్‌ను చక్కగా నిర్వహించారని తెలిపారు. పోలీసులపై దాడులకు పాల్పడిన వారు ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని ఇప్పటికే 75 మందిపై కేసులు నమోదు చేసామని మిగిలిన వారిని కూడా గుర్తించి అరెస్ట్ చేస్తామని తెలిపారు. విలేకరుల సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎల్.సుధాకర్, అడిషనల్ ఎస్పీ శ్రీలక్ష్మి, ఎస్‌బి డిఎస్పీ శ్రీనివాస రెడ్డి, ఒకటవ పట్టణ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథరెడ్డి, ఆర్ఐ. మధు పాల్గొన్నారు.



\- కంటిచూపు కోల్పోయిన కానిస్టేబుల్ రణధీర్

సమస్యలు పరిష్కరించండి

రెండో రోజూ కలెక్టరేట్ ఎదుట వీఆర్‌ఏల దీక్ష

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: విఆర్‌ఏల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టరేట్ ఎదుట విఆర్‌ఏలు రెండో రోజు రిలే దీక్షలను కొనసాగించారు. రెండో రోజు దీక్షల్లో జిల్లా వ్యాప్తంగా విఆర్‌ఏలు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రభుత్వ తీరును నిరశిస్తూ నినాదాలు చేశారు. విఆర్‌ఏల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చైతన్య, సురేంద్రన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విఆర్‌ఏల సమస్యలపై ప్రభుత్వం స్పందించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రకమిటీ పిలుపు మేరకు ఛలో విజయవాడ, జగనన్నకు నేరుగా చెబుదాం పోరాట కార్యాక్రమాల్లో జిల్లాలోని గ్రామ రెవెన్యూ సహాయకులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలని పిలుపునిచ్చారు. విఆర్‌ఏల నాయమైన కోరికలు కనీస వేతనాలు, టిఏ, డిఏలు అమలు చేయాలని నామినీలుగా పనిచేస్తున్న వారిని విఆర్‌ఏలుగా గుర్తించాలని అన్నారు. విఆర్‌ఏల దీక్షలకు సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగారాజు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. విఆర్‌ఏల న్యాయమైన సమస్యలపై ప్రభుత్వం స్పందించి వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విఆర్‌ఏల దీక్షలను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చైతన్య, సురేంద్రన్‌లు మాట్లాడుతూ విఆర్‌ఏల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలన్నారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన జగన్ ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. చాలీచాలనీ జీతాలతో క్షేత్రస్థాయిలో రెవెన్యూ శాఖలో కీలకంగా పనిచేస్తున్న విఆర్‌ఏల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందిచి దీర్ఘకాలికంగా పెండింగ్‌లో కనీస వేతనాల అమలు, నామినీలను విఆర్‌ఏలుగా గుర్తింపు వంటి ప్రధాన సమస్యలతో పాటు టిఏ, డిఏలు పెంపు వంటి సమస్యలు పరిష్కరించాలన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రాల్లో దీక్షలు, కలెక్టర్ దీక్షలు విజయవంతం చేసిన విఆర్‌ఏలు ఈనెల 23, 24వ తేదీల్లో విజయవాడలో రాష్ట్రస్థాయి దీక్షలు, 25న జనన్నకు నేరుగా చెబుద్దాం ఛలో విజయవాడను విజయవతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ రెవెన్యూ సహాయకులు సంఘం జిల్లా అధ్యక్షులు కోదండన్ మాట్లాడుతూ విఆర్‌ఏలు పరిష్కరించాలటూ తాడోపేతో తెచ్చుకొనేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. జిల్లాలోని విఆర్‌ఏలు ఛలో విజయవాడను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఏల సంఘం జిల్లా, మండల స్థాయి నాయకులతో పాటు విఆర్‌ఏలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట రెండో రోజు దీక్షలో పాల్గొన్న వీఆర్‌ఏలు

మైనార్టీలకు సంక్షేమ పథకాలు

మసీదుల పునర్నిర్మాణానికి నిధులు: డీఆర్‌వో

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతుందని సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందించడం జరుగుతున్నదని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్ అన్నారు. మంగళవారం ఉదయం డిఆర్‌ఓ ఛాంబర్ వద్ద గల సమావేశ మందిరంలో మైనారిటీ సంక్షేమశాఖ ద్వారా వివిధ శాఖలలో అమలవుతున్న కార్యక్రమాలకు సంబంధించి పిఎం 15సూత్రాల పథకం కింద సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను కులమతాలకు అతీతంగా నిర్వహిస్తుందని, జగనన్న వసతి దీవెన, విద్యాదీవెన వంటి కార్యక్రమాలతోపాటు కేంద్రప్రభుత్వం అందించే ఉపకార వేతనాలను కూడా సకాలంలో మంజూరు చేసివారి అభివద్ధికి తోడ్పడుతోందని అన్నారు. మైనారిటీలకు సంబంధించి బాలికల గురుకుల పాఠశాలలో చిత్తూరు నందు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, మరో మైనార్టీ వసతి గహం మదనపల్లె నుంచి త్వరలో చిత్తూరుకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా కమిటీ సభ్యుడు అఫ్జల్‌ఖాన్, మైనారిటీ సంక్షేమ అధికారి చిన్నారెడ్డిలు పలు పథకాల అమలు తీరు గురించి వివరించడం జరిగింది. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని మైనారిటీ యువతీయువకులు మంచి అవకాశాలు అందిపుచ్చుకోవాలని అన్నారు. కార్మికశాఖ ఇచ్చే ఈ-శ్రమ్ కార్డ్స్ పొంది ఏదైనా ప్రమాదం జరిగితే ఆ కుటుంబాలను ఆదుకునే ప్రయత్నం చేయాలన్నారు. నిర్మాణంలో పలు మసీదులు ఉన్నాయని త్వరలో వాటి పనులు పూర్తిచేస్తామని ఎస్ఈ పంచాయతీరాజ్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జడ్పి సీఈఓ ప్రభాకర్ రెడ్డి, డ్వామా పిడి గంగాభవాని, ఎస్ఈ పంచాయతీరాజ్ చంద్రశేఖర్‌రెడ్డి, డిఆర్‌డిఏ ఏపీఓ రవి, గహ నిర్మాణశాఖ, విద్యాశాఖలకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.



మైనార్టీల సంక్షేమ పథకాల అమలుపై సమీక్షిస్తున్న డీఆర్‌వో

'టిడిపి నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారు'



అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పుంగనూరు అల్లర్ల నేపధ్యంలో తెలుగుదేశం ముఖ్యనేతలపై అక్రమ కేసులు పెడుతున్నారంటూ టిడిపి నగర అధ్యక్షులు కఠారి హేమలత నేతృత్వంలో మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కళ్ళగంతలతో నిరసన తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాపాడాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్‌సి దొరబాబు, నరగ టిడిపి అధ్యక్షులు కఠారి హేమలత మాట్లాడుతూ పుంగనూరులో చోటు చేసుకున్న సంఘటకు అధికారపార్టీ కారణమైంతే ప్రతిపక్ష పార్టీ, చంద్రబాబుపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో అధికార వైసిపికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం

ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్: మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం, సంబంధిత అధికారులు నిర్లక్ష్యానికి కారణంగా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు చిత్తూరు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మున్సిపల్ కార్మికులు ఏఐటియుసి ఆధ్వర్యంలో మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలో, మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, ఇంజనీరు విభాగ కార్మికులు, డ్రైవర్లు, సుమారు 40,000 మంది కార్మికులు రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ తమ ఆరోగ్యాన్ని క్షీణింప చేసుకుంటున్నా పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించడానికి తీవ్రంగా విమర్శించారు. 26 జిల్లాలో ఉన్నటువంటి కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఏఐటీయూసీ నాయకత్వం ఇతర సంఘాలను సమీకరించి ఐక్య ఆందోళనలు తీవ్రతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ప్రభుత్వ భవనాలు సెప్టెంబర్ 30 లోపు పూర్తి చేయాలి



అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి - రామకుప్పం: ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు సెప్టెంబర్ 30నాటికి పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం రామకుప్పం మండల కేంద్రం మండల కార్యాలయంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ చంద్రశేఖర్‌రెడ్డితో కలసి మండలంలో నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు, జగనన్న పాల వెల్లువ, గహనిర్మాణం, ఓటిఎస్, నా భుమి - నాదేశంపై పంచాయతీ కార్యదర్శిలు, డిజిటల్ అసిస్టెంట్లు, విఆర్ఓలు, కాంట్రాక్టర్లుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జెసి మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న గ్రామసచివాలయ భవనాలు, రైతు భరోషా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, డిజిటల్ లైబ్రరీలు భవనాలు సెప్టెంబర్ 30 నాటి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అదేశించరని తెలిపారు. గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేయడం తోపాటు గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, ఈ భవనాలను వేగవంతంగా పనులను పూర్తి చేయాలన్నారు. బిల్లులకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో లేకుండా అప్లోడ్ చేయాలన్నారు. మండలంలో ప్రస్తుతం వివిధ దశలలో భవనాలు నిర్మాణాపనులు జరుగుతున్నాయని, వీటిని వెంటనే వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జగనన్న పాలవెల్లుకు సంబంధించి వీఆర్వోలు వాలంటీర్లు సమన్వయంతో రిజిస్ట్రేషన్‌లు పూర్తిచేయాలని ఆదేశించారు. నవరత్నాలు పెదలందరికి ఇళ్లపథకం ద్వారా ఇళ్లకు అర్హులైన పెదలందరికి ఇళ్ళ మంజూరు చేయడం జరిగిందని, లబ్ధిదారులు గహాలు నిర్మించు కొనేల గహనిర్మాణం సంస్థ అధికారులు, సచివాలయ సిబ్బంది అందురు సమన్వయం చేసుకొని పనిచేసి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని, అదేవిదంగా ఓటిఎస్ పెండింగ్‌లో ఉన్న వాటిని కూడా పూర్తి చేయాలని సంబంధిత అధికారులని ఆదేశించారు. ఈసమావేశంలో పశు సంవర్ధక శాఖ జెడి ప్రభాకర్, గహనిర్మాణ సంస్థ డీఈ వెంకటేశ్వరావు, ఏఈ సత్యనారాయణ, తహశీల్దార్ మురళి, ఎంపిడిఓ రాధాకష్ణ, ఎంపిపి సుబ్రహ్మణ్యం, మండల కన్వీనర్ బాబురెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, సెక్రటరీలు, డిజిటల్ అసిస్టెంట్లు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మామిడిలో యాజమాన్య పద్ధతులపై అవగాహన

సేంద్రియ ఎరువుల వాడకంతో నాణ్యమైన దిగుబడులు

జిల్లా ఉద్యానవన శాఖ అధికారి



సమావేశంలో మాట్లాడుతున్న ఉద్యానవనశాఖ ఏడీ మధుసూదన్‌రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో ఎక్కువగా సాగయ్యే మామిడి పంటకు సంబంధించి మంచి యాజమాన్య పద్ధతులు ఖర్చు తగ్గించుకోవడం సేంద్రియ ఎరువులు వాడకం ద్వారా నాణ్యమైన ఉత్పత్తులు పొందే అవకాశం ఉంటుందని జిల్లా ఉద్యానవనశాఖ అధికారి మధుసూదన్ రెడ్డి తెలిపారు. చిత్తూరులోని మ్యాంగో భవన్‌లో మంగళవారం నాడు మామిడి కాయలకోత తర్వాత తీసుకోవాల్సిన చర్యలు గురించి విఏఏలు, విహెచ్‌ఏలు, విఎస్‌ఏలు, రైతు భరోసా కేంద్రాలకు సంబంధించిన సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జిల్లావ్యాప్తంగా ఉన్న సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు కూడా పాల్గొని చేపట్టాల్సిన చర్యలు గురించి వివరించారు. ఈసందర్భంగా ఉద్యానవనశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో సుమారు 55వేల హెక్టార్లలో మామిడి పంట సాగు అవుతుందని రెండు రైతు భరోసా కేంద్రాల పరిధిలో మినహా మిగతా అన్ని రైతు భరోసా కేంద్రాల పరిధిలోను మామిడి పంట ఉందని ప్రస్తుతం మామిడి కోత పూర్తి అయిందని మామిడి కోత పూర్తి అయిన తర్వాత సరైన యాజమాన్య చర్యలు చేపట్టి రైతులకు మంచి ఆదాయం రానున్న రోజులలో వచ్చే విధంగా చూడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని అన్నారు. క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి మామిడిలో యాజమాన్య పద్ధతులు గురించి వివరించాలని సేంద్రియ ఎరువులు వాడడం ద్వారా ఖర్చు తగ్గించుకొని నాణ్యమైన ఉత్పత్తులు పొంది అధిక ధరలు పొందే వీలుంటుందని విషయంపై అవగాహన కల్పించాలని అన్నారు. వీలైనంత వరకూ సస్యరక్షణ చర్యలు తక్కువ స్థాయిలో చేపట్టాలని ఆ విధంగా చేపట్టడం వల్ల నాణ్యమైన ఉత్పత్తులు రావడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని 506 రైతు భరోసా కేంద్రాలలో ఉద్యానవన శాఖ సిబ్బంది రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త రాఘవేంద్ర మాట్లాడుతూ వర్షాలు రాగానే కలుపు తీసి దున్నడం ప్రారంభించాలని, అలాగే సేంద్రియ ఎరువులు ఎక్కువగా వాడటం వల్ల నాణ్యమైన ఉత్పత్తులు దిగుబడి కావడం జరుగుతుందని ఈ నాణ్యమైన ఉత్పత్తులకు మంచి ధరలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త రెడ్డిరాజు, ఏపీఎంఐపీ పిడి వెంకట రమణారెడ్డి ఉద్యానవన శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వీఎస్‌కండ్రిగ దళితులకు సాగుపట్టాలివ్వాలి: వ్యకాసం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి జిల్లా బి ఎన్ కండ్రిగ మండలం విఎస్ కండ్రిగ దళితులు గత 30 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మాజీ ఎంపీ పి మధు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు మాట్లాడుతూ దళితులు 30 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న భూములను రెవెన్యూ అధికారులు వేరే ఆరుగురికి పట్టాలు చేయడం ఎంతవరకు న్యాయమని అధికారుల మీద ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా తిరుపతి జిల్లా కలెక్టర్ స్పందించి బినామి పట్టాలు రద్దుచేసి సాగులో ఉన్నటువంటి 70 మంది దళితులకు పట్టాల మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే వ్యవసాయ కార్మిక సంఘం అన్ని సంఘాలను కలుపుకొని పోరాటం ఉదతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గ్రామస్తులు యన్ కష్ణయ్య, వెంకట కష్ణయ్య, వెంకటరమణయ్య, మణి ,వెంకటరత్నం పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట సాగుపట్టాలివ్వాలని ధర్నా

నేడు ఆజాది కా అమృత్ మహోత్సవ్

స్వాతంత్ర్య సమర యోధులను సన్మానించాలి: కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ షన్మోహన్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఆగస్టు 9 నుంచి నిర్వహించనున్న నా భూమి- నా దేశం కార్యక్రమం గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాల స్థాయిలో నిర్ణయించిన విధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ అన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ చిత్తూరు ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు, జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం 9వ తేదీన ఎంపీడీఓల ఆధ్వర్యంలో నిర్ణయించిన గ్రామ పంచాయతీలలో వందమందికి తక్కువ కాకుండా పాల్గొనేటట్లు ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామంలోని ప్రజాప్రతినిధులతోపాటు విద్యార్థులు పాల్గొనేటట్లు చూడాలని, పాల్గొనే వారందరూ యాప్‌ను డౌన్లోడ్ చేసుకొని వారు తీసుకునే సెల్ఫీలను అందులో అప్లోడ్ చేసేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించి తీసిన ఫోటోలను అప్లోడ్ చేయాలని, జెండా వందనం చేసి జాతీయ గీతం పాడాలన్నారు. డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, డ్వామా పిడి గంగాభవాని, డిపిఓ లక్ష్మి, డిఆర్‌పిసి షణ్ముగ రామ్ తదితరులు పాల్గొన్నారు.

చేయూత పథకాలతో ఆర్థిక పురోభివృద్ధి




వీధి విక్రయదార్లను సన్మానిస్తున్న డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఆర్థిక చేయూత పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా పురోభివద్ధి సాధించాలని నగర కమిషనర్ డాక్టర్ జె. అరుణ పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి స్వానిధి పథకం అవగాహన, సన్మాన కార్యక్రమాన్ని మంగళవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో మేయర్ ఎస్.అముద, మెప్మా పీడీ రాధమ్మ, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి, ఎల్డీఎం హారిస్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... పీఎం స్వానిధి పథకాన్ని నగరంలోని చిరువ్యాపారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడడం హర్షించదగ్గ విషయమన్నారు. రుణాలను తిరిగి చెల్లించడం ద్వారా బ్యాంకులు మరింత నమ్మకంతో మళ్లీ రుణాలు ఇస్తాయన్నారు. నగర మేయర్ ఎస్.అముద మాట్లాడుతూ.. వీధి విక్రయదారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుంటుందన్నారు. బ్యాంకులు అందించే రుణాలతో వ్యాపారాలు చేసి ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఇదే సమయంలో రుణాలు తిరిగి చెల్లించడం ద్వారా మరింత మందికి రుణాలు అందించడానికి బ్యాంకులు ముందుకు వస్తాయన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో పీఎం స్వానిధి రుణాలు విరివిగా అందించిన ఆరుగురు బ్యాంకు మేనేజర్లను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. రుణాల మంజూరులో పాత్ర పోషించిన సీఓలను అభినందించారు. కార్యక్రమంలో సీఎంఎం గోపి, బ్యాంక్ మేనేజర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మత్స్యకారుల నష్టాలను గుర్తించాలి : ఎంపీ

తిరుపతి టౌన్ : 'గత మూడేళ్లలో మత్స్యకారులు సముద్ర చేపల వేట ద్వారా కలిగిన నష్టాలను గుర్తిస్తున్నారా?' అని తిరుపతి ఎంపి గురుమూర్తి ప్రశ్నించారు. ఎక్కువ నష్టాలు సంభవించడానికి కారణాలు, పరిష్కరించడానికి తీసుకున్న చర్యలను, డీజిల్ ధరలతో ఇబ్బందులను గుర్తించాలన్నారు. కేంద్ర మత్స్యశాఖా మంత్రి పర్షోత్తం రూపాల సమాధానం ఇస్తూ మత్స్యశాఖ వద్ద నష్టాలకు సంబంధించిన ఎటువంటి నివేదిక లేదని తెలిపారు. నీలి విప్లవాన్ని తీసుకురావాలనే లక్ష్యంతో ప్రధాన్ మంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని కేంద్రం తీసుకొచ్చిందన్నారు.

బిజిగానిపల్లిలో 'గడపగడపకు మన ప్రభుత్వం'


ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్సీ భరత్

ప్రజాశక్తి-గుడిపల్లి: మండలంలోని గుడిపల్లి గ్రామపంచాయతీ బిజిగానిపల్లి గ్రామంలో మంగళవారం ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ప్రతి గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబ సభ్యులకు వివరించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ వైసీపీది పేదల ప్రభుత్వం అని, దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం జగన్ సంక్షేమ పథకాలు అందిస్తూ, పేదలకు అండగా ప్రజల శ్రేయస్సుకు పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి కష్ణమూర్తి, ఎంపీపీ వరలక్ష్మి, స్థానిక సర్పంచ్ చంద్రయన్, మండల కో కన్వీనర్ రామ్మూర్తి, సింగిల్ విండో ఛైర్మన్ కష్ణమూర్తి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: గంగాధరనెల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్, హెల్పర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం చిత్తూరు ఆర్డీవో ఆఫీస్‌లో ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు సిడిపిఒ వినతశ్రీ మంగళవారం తెలిపారు. మండలంలో ఖాళీగా ఉన్న ఆత్మకూరు మెయిన్ అంగన్‌వాడీ వర్కర్, ఈదర పాలెం (రామానాయుడు పల్లి) మినీ అంగన్‌వాడీ వర్కర్, కలిజవేడు బాలాపురం, పాత వెంకటాపురం, దళవాయిపల్లిలో అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులకు, పెనుమూరు మండలంలోని కె.గొల్లపల్లెలో అంగన్‌వాడీ హెల్పర్, పాలసముద్రం మండలంలోని వనదుర్గాపురంలో అంగన్‌వాడీ హెల్పర్ పోస్ట్ లకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ విద్యార్హతతో పాటు కులం, నివాస ఒరిజినల్ సర్టిఫికెట్లతో చిత్తూరు ఆర్డీవో ఆఫీస్‌లో హాజరుకావాలని సిడిపిఒ పిలుపునిచ్చారు.

వార్డు ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి-వి.కోట: మండలంలో వివిధ కారణాలతో ఖాళీ అయిన గ్రామపంచాయతీ వార్డులకు ఎన్నికల నోటిఫికేషన్ మంగళవారం విడుదలైనట్లు ఎంపీడీవో మహేష్ తెలిపారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ మండల పరిధిలోని కొంగాటం 1, నెర్నిపల్లి 2, చింతమాకులపల్లి 5, గ్రామపంచాయతీలలో ఒక్కో వార్డుకు ఎన్నికలు నిర్వహించనునట్లు తెలిపారు. ఆగస్టు 8 నుండి 10 వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు చెప్పారు. ఆగస్టు 19 న ఎన్నికలు నిర్వహించి అదే రోజు ఫలితాలు వెల్లడించనున్నట్లు తెలిపారు. సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల వేడి మొదలైంది.

నియామకం




ప్రజాశక్తి-నగరి: అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులు పప్పల రామమోహన రావు ఆధ్వర్యంలో నగరి పట్టణంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో అవిభాజ్య చిత్తూరు జిల్లా(తిరుపతి-చిత్తూరు)ఇంచార్జ్‌గా పి.చిరంజీవి రెడ్డిని నియమిస్తున్నట్లు వెల్లడించారు. సమాజంలో మానవ హక్కుల పట్ల అవగాహన కల్పిస్తూ హక్కుల ఉల్లంఘనని ప్రశ్నిస్తూ, ప్రజల పక్షాన నిలబడాలనే లక్ష్యంతో పనిచేస్తున్న అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం విస్తరణలో భాగంగా నగరి పట్టణానికి విచ్చేసిన సంఘం రాష్ట్ర స్థాయి నాయకులు డాక్టర్ ఎస్.రవీంద్ర భరత్, బి.దామోదర్ రావు, విల్లూరి పైడారావు, కెవిఎస్ నాయుడు, పి మల్లేశ్వరరావు, పి అప్పలనాయుడు, ఐ.లింగరాజు సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ రాజరాజేశ్వరి దేవి సేవలో గుంతకల్ రైల్వే ఎస్పీ


శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆలయంలో గుంతకల్ రైల్వే ఎస్పీ

ప్రజాశక్తి-కార్వేటినగరం: కార్వేటినగరం స్కందపుష్కరణి వద్ద వెలసిన శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆలయంలో మంగళవారం అర్చకులు రామమూర్తి స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో గుంతకల్ రైల్వే ఎస్పీ చౌడేశ్వరి పాల్గొన్నారు. అనంతరం చౌడేశ్వరి ఆలయ పరిసరాలను పరిశీలించి ఆహ్లాదకరంగా ఉందని, అప్పుడప్పుడు ఇక్కడికి వచ్చి అమ్మవారిని దర్శించుకుని వెళ్తానని ఎస్పీ చౌడేశ్వరి తెలిపారు. అనంతరం ఎస్పీ సంస్థానాధీశులు నిర్మించిన స్కంద పుష్కరిణిని అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ వెంట డిఎస్ఆర్పి షానుషేక్ పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ


విద్యార్థుల పఠనా శక్తిని పరిశీలిస్తున్న ఎంఈఓ 2

ప్రజాశక్తి-సోమల: సోమల మండల విద్యాశాఖ అధికారిణి-2 శివరత్నమ్మ మంగళవారం పలు పాఠశాలలను తనిఖీ చేసి ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్నం భోజనం, పాఠశాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల పఠనా శక్తి, రాయడం తదితర అంశాలను పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నంజంపేట, తుగడం వారి పల్లి, పొదలకుంటపల్లి పాఠశాలలను తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా హోమం

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమల సమీపంలోని బంగారు తిరుత్తణి వద్ద ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం ఆలయ ధర్మకర్త దంపతులు ధర్మకర్త దంపతులు శ్రీదేవి, మురళీకృష్ణ లు, భక్తులు చండీహోమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు హోమగుండం వద్ద వేదమంత్రాలు చదువుతూ శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ధర్మకర్త దంపతులు పుష్ప కావడి ఎత్తి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం తిరుమల తిరుపతి దేవస్థానం కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

30 లోపు ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు పూర్తి చేయాలి


సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి-రామకుప్పం: ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు సెప్టెంబర్ 30వ తేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం జాయింట్ కలెక్టర్ రామకుప్పం మండల కేంద్రం మండల పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డితో కలిసి మండలంలో నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు, జగనన్న పాల వెల్లువ, గహ నిర్మాణం, ఓటీఎస్, నాభుమి-నాదేశం పై పంచాయతీ కార్యదదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, విఆర్ఒ లు, కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న గ్రామ సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ లు, డిజిటల్ లైబ్రరీల భవనాలు సెప్టెంబర్ 30 నాటికి పూర్తి చేయాలని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశించారని తెలిపారు. గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేయడంతోపాటు గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, ఈ భవనాల పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. బిల్లులకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో లేకుండా అప్లోడ్ చేయాలన్నారు. మండలంలో ప్రస్తుతం వివిధ దశలలో భవనాల నిర్మాణా పనులు జరుగుతున్నాయని, వీటిని వెంటనే వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జగనన్న పాలవెల్లువకు సంబంధించి వీఆర్వోలు, వాలంటర్లు సమన్వయంతో రిజిస్ట్రేషన్‌లు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో పశు సంవర్ధక శాఖ జెడి ప్రభాకర్, గృహ నిర్మాణ సంస్థ డీఈ వెంకటేశ్వరావు, ఏఈ సత్యనారాయణ, తహశీల్దార్ మురళి, ఎంపిడిఒ రాధాకష్ణ, ఎంపీపీ సుబ్రహ్మణ్యం, మండల కన్వీనర్ బాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'పెద్దిరెడ్డి జోలికొస్తే ఖబడ్దార్'


విలేకరుల సమావేశంలో పాల్గొన్న వైసీపీ నాయకులు

ప్రజాశక్తి-పలమనేరు: పుంగనూరు ఘటనపై పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని పలమనేరు వైసీపీ నియోజకవర్గ నాయకులు టిడిపి నాయకులకు హెచ్చరించారు. మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ చెంగా రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ప్రహల్లాదలు మాట్లాడుతూ 2024 ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తెలుగుదేశం పార్టీ కనుమరుగైపోతుందనే భావనలో చంద్రబాబు నాయుడు లేనిపోని ఆరోపణలు చేస్తూ గొడవలు సృష్టించి ప్రజల మధ్య చిచ్చుపెట్టే కార్యక్రమం చేస్తున్నాడని తెలిపారు. పుంగనూరులో పోలీసులపైన కూడా ప్రజాస్వామ్యం తలదించుకునే విధంగా దాడి చేయడం హేయమైన చర్య అని తెలిపారు. రాష్ట్రంలోనే 64 ఎమ్మెల్యేలను గెలిపించుకున్న మా పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి అని మీలాగా కుప్పం మినహా జిల్లాలో మిగతా ఎక్కడా గెలిపించుకోలేని మీ నాయకుడుతో పోల్చటం సరికాదన్నారు. అలాంటి నాయకుడి పైన పదేపదే రౌడీలు అని సంబోధించడం టిడిపి నాయకులకు తగదని మళ్లీ పునరావృతం అయితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. టిడిపి హయాంలో ఎల్ఈడీ లైట్లు, ఫైబర్ నెట్ కుంభకోణం, నీరు-చెట్టు పనుల పేరుతో మీరు చేసిన అవినీతి గురించి ప్రజలందరికీ తెలుసు అని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పై దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కమల్ బాష, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాశక్తి-గుడిపల్లి: వర్శిటీలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి సూచించారు. మంగళవారం ద్రావిడ విశ్వవిద్యాలయం కన్నడ విభాగం ఆచార్య కె.శారద ఆధ్వర్యంలో "కన్నడ దళిత ఉద్యమం-సాహిత్యం" అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మైసూరు విశ్వవిద్యాలయం కన్నడ విభాగం ప్రొఫెసర్ ఎమ్.ఎస్.శేఖర్ ప్రత్యేక వక్తగా విచ్చేసి ప్రసంగించారు. కన్నడలో దళిత ఉద్యమం పుట్టుక, అభివృద్ధిపై ఆయన వివరించారు. తెలుగు సాహిత్యంలో ముఖ్యంగా దిగంబర కవిత్వం, దళిత ఉద్యమం 1970లో కన్నడ దళిత సాహిత్యాన్ని బాగా ప్రభావితం చేసిందని అన్నారు. దళిత ఉద్యమం దళితుల ఆత్మగౌరవాన్ని సుసంపన్నం చేసిందన్నారు. ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా ఉద్యమ విధానాలు మారుతున్నాయని అన్నారు. అనంతరం ప్రత్యేక వక్త ప్రొఫెసర్ ఎమ్.ఎస్.శేఖర్‌ను వర్శిటీ తరపున శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆచార్య జయలలిత, డా.దుర్గాప్రవీణ్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ కేసులకు భయపడేది లేదు


మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

ప్రజాశక్తి-రామకుప్పం: వైసీపీ నేతలు బనాయిస్తున్న అక్రమ కేసులకు భయపడేది లేదని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పత్రా నారాయణ చారి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, టీడీపీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డిలు తెలిపారు. కుప్పం తెలుగు యువత రామకుప్పం మండలంలో చేపట్టిన సైకిల్ యాత్ర ఐదో రోజు కెంచనబల్ల, సింగాశముద్రం, విజలాపురం పంచాయతీలో కొనసాగింది. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో సభల్లో వారు మాట్లాడుతూ వైసీపీ పాలకుల తీరుపై మండిపడ్డారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటర్ల మనసు దోచుకోవాలి తప్ప ప్రతిపక్ష నేతలు, కార్యకర్తలు, అరాచకాలను ప్రశ్నించిన ప్రజలపై అక్రమ కేసులు బనాయించి భయపెట్టాలని చూడటం తగదన్నారు. కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు నేతృత్వంలో టీడీపీ ప్రభుత్వాలు వేలాది కోట్లతో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు చెప్పి తాము ఓట్లు అడుగుతున్నామన్నారు. వైసీపీ నేతలు తమ ప్రభుత్వంలో కుప్పంలో చేసిన అభివృద్ధి ఏమీలేకపోవడంతో వారు అరాచకాలు సృష్టించి ఎన్నికల్లో లబ్ది పొందాలని ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో వైసీపీకి తగు విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈసారి ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును కుప్పం ప్రజలు లక్షకు పైగా మెజారిటీతో ఘన విజయం అందించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రామమూర్తి, గంట్లప్ప గౌడ్, సత్య, సత్యేంద్ర శేఖర్, టివి రవి, విజయ్ కుమార్ రెడ్డి, సుబ్రీ, బాలు, సతీష్ , అవినాష్, ఆదిల్, విశ్వనాథ్, నవీన్, శంకర్ చలం తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ సర్వేను వేగవంతం చేయాలి



ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మండలంలోని దిగువ మంగుంట గ్రామంలో మంగళవారం ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు మండలంలోని ఓటర్ సర్వేను ప్రతి బిఎల్ఒ లు వేగవంతం చేయాలని తహశీల్దార్ లోకనాథ్ పిళ్లై అన్నారు. ఈ సందర్భంగా ఆయన దిగువ మంగుంటలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ సర్వే చేశారు. డబల్ ఎంట్రీలు ఉన్న, మరణించిన వాళ్లు, కొత్త ఓటర్లు తమ ఓటును నమోదు చేసుకోవాలని, ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తహశీల్దార్ అన్నారు. ఈయన వెంట రెవెన్యూ సిబ్బంది బిఎల్వోలు పాల్గొన్నారు.



ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులలో భాగంగా జ్వరాలు అధికంగా ఉన్న గ్రామాల్లో రక్త పరీక్షలు ఎక్కువగా చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, సబ్ యూనిట్ అధికారులు జయశంకర్, శ్రీనివాసులు రెడ్డి, సిహెచ్ఒ అనురాధ, సూపర్‌వైజర్ గోపి, ల్యాబ్ టెక్నీషియన్ జిలాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని బొమ్మయ్యపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం బొమ్మయ్యపల్లి గ్రామంలో ప్రతి గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేవా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏవైనా ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆ పంచాయతీలో మాజీ ఎంపీపీ పురుషోత్తం, రైతు సంఘం నాయకుడు ఉమచంద్రారెడ్డి, ఉమాపతి డిప్యూటీ సీఎంను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పద్మనాభరెడ్డి, స్థానిక సర్పంచ్ గోవిందయ్య, మాజీ సర్పంచ్ రాణమ్మ , స్థానిక వైసీపీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: నగరి నియోజకవర్గంలోని పుత్తూరు డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ హబ్ ను స్థాపించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కళాశాలలోని స్కిల్ హబ్‌లో పదో తరగతి, డిగ్రీ చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వివరాలకు ఫోన్‌నంబరు 6300954441 ను సంప్రదించాలని కోరారు.

విద్యతో ఉన్నత శిఖరాలు


విద్యాసామగ్రి పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: విద్యతో ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చని విద్యాశాఖ అధికారి-2 రమేష్ బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గ్రేడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యాసామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఎదుగుదలకు విద్య ప్రామాణికమని, కావున అందరూ విద్య నేర్చుకోవాలన్నారు. అనంతరం విద్యాసామగ్రిని రమేష్ బాబు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కష్ణమూర్తి, గ్రేడ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు శేషాద్రి, ప్రధానోపాధ్యాయులు ధనంజయరాజు, ఉపాధ్యాయులు లీలావతి, వనజకుమారి, ఉషా, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల వివరాలు తప్పనిసరి

ప్రజాశక్తి-గంగవరం: వేరుశనగ విత్తనాల తర్వాత అంతర్పంటగా ఉలవలు చల్లుకునేందుకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న విత్తనాలు కొనుగోలు చేయడానికి రైతులు వారి వివరాలను స్థానిక ఆర్‌బీకే కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి హేమలత మంగళవారం తెలిపారు. అనంతరం హేమలత మాట్లాడుతూ విత్తనాలు కావాల్సిన రైతులు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ నెంబరు, భూమి ఖాతా నెంబర్‌తో పాటు విస్తీర్ణం కూడా తెలియజేసి పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా ఆడికృత్తిక ఏర్పాట్లు



ప్రజాశక్తి-నగరి: ఆడి కత్తిక ఉత్సవాలను నియోజకవర్గ ప్రజలు ఎక్కువగా ఆచరిస్తారు. ఇక్కడ నివశించే శెంగుంద మొదలియార్ కులస్థుల్లో ఈ పండుగ ఎక్కువ ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. నగరి నుంచి కావళ్లతో వెళ్లే భక్తులు తిరుత్తణి కొండకు వెళ్లి మొక్కులు చెల్లించడం పరిపాటి. బుధవారం ఆడికృత్తిక కావడంతో మంగళవారం నుంచే భక్తులు పూజా సామగ్రి కొనుగోలు చేయడం ప్రారంభించడంతో బజారు ప్రాంగణం జనంతో నిండింది. పండగ రోజు కావడంతో పూజాసామగ్రి ధరలకు రెక్కలు వచ్చాయి. పువ్వులు ఎక్కువ ధర పలికాయి. బజారు ప్రాంగణంలో కావళ్ల విక్రయాలు ఊపందుకున్నాయి. కాగా తిరుత్తణిలో ఆడి భరణిని పురస్కరించుకొని మంగళవారం భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేక, ధీపారాదనలు చేశారు. స్వామి వారిని బంగారు కవచం, వజ్రాల హారం, ముత్యాలహారం, మరకత హారాలతో అలంకరించారు. ప్రత్యేక పుష్పార్చనలు చేశారు.

పట్టు వస్త్రాల సమర్పణ


పట్టు వస్త్రాలు తీసుకువస్తున్న పెద్దిరెడ్డి దంపతులు

ప్రజాశక్తి-సోమల: సదుంలోని గార్గేయ నది ఒడ్డున వెలసిన శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ఆడికృత్తిక మహోత్సవాల సందర్భంగా స్వామి వారికి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్ది రెడ్డి దంపతులు మంగళవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సం దర్భంగా అర్చకులు, వేదపండితులు పెద్దిరెడ్డికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అంతకు ముందు ఆల యంలో పీలేరుకు చెందిన ధనలక్ష్మి డిజిటల్ సేవా సంస్థ వారు రూ.40 వేల విలువగల సుబ్రమణ్య స్వా మి వారి ఆయుధం, కుక్కుటధ్వజాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో భాగంగా ఆల యంలో హోమాలు నిర్వహించారు. భక్తులు కావిళ్ళు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సోమశేఖర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ రేణుక, ఎంపిపి ఎల్లప్ప, నడిగడ్డ సర్పంచ్ నారాయరెడ్డి, సోమల మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ శివా రెడ్డి, సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ రమేష్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు కష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేకాలంకరణలో కరకంఠేశ్వరస్వామి

ప్రజాశక్తి-నగరి: పట్టణ పరిధిలోని శ్రీకామాక్షి సమేత కరకంఠేశ్వర ఆలయంలోని శ్రీ కాలభైరవ స్వామికి మంగళవారం అష్టమి పూజల్లో భాగంగా విభూతి అలంకరణ చేశారు. అలంకరణ భక్తులను అమితంగా ఆకట్టుకుంది. అష్టమి పూజలను పురస్కరించుకొని కాలభైరవ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామికి పాలు, పెరుగు పంచామృతంతో అభిషేకం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేరాలు-ఘోరాలు

బండ్ల భీమన్నకు నివాళి


నివాళి అర్పించిన ఎంపీపీ

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన భీమన్న (90) మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు. ఆయన వృత్తిరీత్యా రాతిబండ్లను విక్రయిస్తూ ఉండేవాడు. సోమవారం రాత్రి అకస్మాత్తుగా మరణించడంతో విషయం తెలుసుకున్న ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, సర్పంచులు కొమ్ము వెంకటేష్, బాలకష్ణ మంగళవారం నాగిరెడ్డి పల్లి గ్రామానికి మంగళవారం చేరుకొని భీమన్న మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు.

రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు


క్షతగాత్రురాలికి చికిత్స చేస్తున్న వైద్యుడు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలైన సంఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు.. మండలంలోని గొల్ల చీమలపల్లి పంచాయతీ పరిధిలోని గడ్డ ఇండ్లు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న చాముండేశ్వరి విధులు నిర్వహించుకొని ద్విచక్ర వాహనంలో మండల కేంద్రానికి తిరిగి వస్తుండగా రామనపల్లి గ్రామ సమీపాన హఠాత్తుగా జేసీబీ దూసుకువచ్చి ఢీకొంది. దీంతో ఉపాధ్యాయురాలికి తీవ్రగాయాలవ్వడంతో వెంటనే స్థానికులు 108కు ఫోన్ చేసి బైరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న ఎంఈఓ సాయి లీల, ఎంఈఓ 2 సుబ్రమణ్యం, ఉపాధ్యాయులు ఆసుపత్రికి చేరుకొని గాయాలైన ఉపాధ్యాయురాలిని చూసి వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్సకు పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఉపాధ్యాయురాలి కుటుంబ సభ్యులు తెలిపారు.

నీళ్ల ట్యాంకర్ బోల్తా


ప్రమాదవశాత్తు బోల్తాపడిన నీళ్ల ట్యాంకర్

ప్రజాశక్తి-వి.కోట: మండల పరిధిలోని మద్దిరాళ్ళ వద్ద ప్రమాదవశాత్తు నీళ్ల ట్యాంకర్ మంగళవారం బోల్తా పడింది. స్థానికుల కథనం మేరకు వివరాలు... మద్దిరాల సమీపంలో నీటితో వెళుతున్న ట్యాంకర్ ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ చాకచక్యంగా తప్పించుకున్నాడు. ఎవరికీ ఎటువంటి నష్టం జరగకపోవడంతో అందరూ స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

ఇరు వర్గాల ఘర్షణ

ప్రజాశక్తి-సోమల: ఈనెల 6వ తేదీ పాలేటి అమ్మవారి జాతర నిర్వహణ సందర్భంగా పెద్ద ఉప్పరపల్లి పంచాయతీ హరిజనవాడకు చెందిన ఇరువర్గాల వారు పాలేటి అమ్మవారి జాతరలో డప్పులు వాయించడం విషయంగా ఘర్షణపడి ఒకరినొకరు కొట్టుకున్నారు. దీంతో మంగళవారం ఒక వర్గం వారైన అనిల్, మోహన్, వెంకటస్వామి, వెంకటేష్, నాగేంద్ర అదేవిధంగా మరొక వర్గం వారైన శ్రీనివాసులు, సోమశేఖర్, కవిత, చిన్నక్క, ప్రభావతి లపై ఇరువర్గాల ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు స్థానిక ఎస్ఐ వెంకట నరసింహులు తెలిపారు.

ఉచిత పశువైద్య శిబిరం


ఉచిత పశువైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-సోమల: మండలంలోని అన్నెమ్మ గారి పల్లి పంచాయతీలలో గల రెడ్డివారి పల్లెలో సోమల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ముద్ద చర్మ వ్యాధి నిరోధానికి పశువులకు టీకాలు పంపిణీ చేసి, అనంతరం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారిణి చందన ప్రియ మాట్లాడుతూ ఆగస్టు ఒకటవ తేదీ నుండి మండలంలో ముద్ద చర్మవ్యాధి నిరోధానికి టీకాలు పశువులకు వేస్తున్నారని, ఈ క్రమంలో రెడ్డివారి పల్లెలో పశువులకు ముద్ద చర్మవ్యాధి రాకుండా టీకాలు వేయడం జరిగిందని, అదేవిధంగా ముద్ద చర్మ వ్యాధి వస్తే ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయంపై పశుయజమానులకు వివరంగా తెలిపారు. అపోహలు విడనాడాలని కచ్చితంగా పశుయజమానులు తమ పశువులకు ముద్ద చర్మవ్యాధి నివారణ టీకా వేయించాలని కోరారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రమణ, రామకృష్ణ పాల్గొన్నారు.